# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY
నిజం మా నైజం
RNI NO:TELTEL/2022/81794
PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH
www.vasthavatelangana.com
ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 16  గురువారం, ఏప్రిల్ 24, 2025,  పేజీలు - 8  వెల : 3/-







## రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్..
### వారికి ఒక్క పూట మాత్రమే పని



**హైదరాబాద్,**తెలంగాణలో ఎండలు బెంబేలెత్తిస్తున్నాయి. గత కొద్దిరోజులుగా ఉష్ణోగ్రతలు అధికంగా పెరగడంతో ప్రజలు బయటకు వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అటు రాష్ట్రంలోని ఉద్యోగులు, కార్మికులు సైతం ఎండలో విధులు నిర్వర్తించేందుకు ఇబ్బం దులు పడుతున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు తెలంగాణలోని పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు, కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది రేవంత్ సర్కార్.ఎండల్లో విధులు నిర్వర్తించడంలో గ్రామ పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మండుతున్న ఎండల నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్మికులకు ఒక్క పూట విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు.గత కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరిగాయని.. మండుటెండలో విధులు నిర్వర్తించడం కష్టంగా ఉందని కార్మిక సంఘాలు ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించాయి. తీవ్రమైన వేసవి పరిస్థితుల్లో గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక్క పూట విధులకు అనుమతించాలని కోరాయి. అయితే కార్మిక సంఘాల విజ్ఞప్తిని దృష్టిలోకి తీసుకున్న ప్రభుత్వం.. వాతావరణ పరిస్థితులను బట్టి పని సమయాలు సర్దుబాటు చేయాలని సూచించింది.

# తెలంగాణలో జపాన్ సంస్థలు
## రూ.1000 కోట్ల ప్రారంభ పెట్టుబడి

**జపాన్ :**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన ముగిసింది. ఏప్రిల్ 16న మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృందంతో కలిసి రేవంత్ రెడ్డి జపాన్ వెళ్లారు... దాదాపు వారంరోజుల పాటు ఈ పర్యటన కొనసాగింది. తెలంగాణకు పెట్టుబడులు తీసుకువచ్చేందుకు చేపట్టిన ఈ పర్యటన బుధవారంతో ముగిసింది. ఇవాళ ముఖ్యమంత్రి నేతృత్వంలోని బృందం తెలంగాణకు చేరుకుంది. అయితే ఈ పర్యటన ద్వారా భారీ పెట్టుబడులను తీసుకువచ్చినట్లు రేవంత్ బృందం చెబుతోంది. ఈ నిధులు కేవలం రాష్ట్ర అభివృద్ధికే కాదు ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మరింత పెరిగేలా తోడ్పడతాయని చెబుతున్నారు. ఇలా జపాన్ నుండి తెలంగాణకు ఎన్ని పెట్టుబడులు రానున్నాయి? సీఎం బృందం ఏఏ సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది? ఈ పెట్టుబడుల వల్ల వచ్చే ఉద్యోగాలెన్ని? ఇక్కడ తెలుసుకుందాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడిన తెలంగాణ టీమ్ వారంరోజుల పాటు జపాన్ లో విస్తృతంగా పర్యటించారు. ఆ దేశానికి చెందిన చాలామంది



పెట్టుబడిదారులు, వ్యాపార సంస్థలను మన దేశానికి ఆహ్వానించారు. ఈ క్రమంలోనే పలు సంస్థలతో ఒప్పందాలు కూడా చేసుకున్నారు. హైదరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీలో నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలన్న ప్రణాళికకు జపాన్ దిగ్గజ సంస్థ మారుబెనీ సహకరించేందుకు సిద్ధమైంది. రూ.1000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో 600 ఎకరాల్లో దీన్ని డెవలప్ చేయనున్నారు. ఈ ఇండస్ట్రియల్ పార్క్ ద్వారా రూ.5 వేల కోట్ల పెట్టుబడులు, 30 వేలకు పైగా ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు.ఇప్పటికే హైదరాబాద్ శివారులోని రుద్రారంలో తోషిబా ప్లాంట్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే తోషిబా ట్రాన్స్ మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఇండియా ఆధ్వర్యంలో మరో రూ.562 కోట్లతో విద్యుత్ పరికరాల తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు తెలంగాణతో ఒప్పందం చేసుకుంది తోషిబా సంస్థ.ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి కోసం తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యాయి ఎన్టిటి డేటా, నెయిసా సంస్థలు. ఈ రెండు సంస్థలు డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు సిద్ధమయ్యాయి. ఈ మేరకు రూ.10,500 కోట్ల పెట్టుబడులతో ఒప్పందం చేసుకున్నాయి.జపాన్ లోని టిజియూకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, రాజ్ గ్రూప్ లతో తెలంగాణ ఓవర్సీస్ మాన్ పవర్ కంపనీ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. ఈ రెండు సంస్థల ద్వారా 500 మందికి ఉద్యోగాలు కల్పించే ఏర్పాట్లు చేయనున్నారు.

## ముగిసిన హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలు
### ఎన్ని ఓట్లు పోలయ్యాయంటే



**హైదరాబాద్ :**హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బుధవారం ఉదయం ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. మొత్తం పోలింగ్ శాతం 75.57గా నమోదైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం, కాంగ్రెస్ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా బీఆర్ఎస్ పార్టీ మాత్రం ఓటింగ్‌కు దూరంగా ఉంది.మొత్తం 112 ఓట్లలో 88 ఓట్లు పోలయ్యాయి.హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. సుమారు 250 మంది పోలీసులతో బందోబస్తులో పాల్గొన్నారు.బ్యాలెట్ పద్ధతిలో జరగిన ఈ పోలింగ్‌కు ఎక్స్ అఫిషియో సభ్యుల కోసం ఒక పోలింగ్ కేంద్రం, కార్పొరేటర్లకు మరో కేంద్రం ఏర్పాటు చేశారు. 500 పోలింగ్ కేంద్రంలో ఓ మైక్రో అబ్జర్వర్‌తో పాటు, ఓ కౌంటింగ్ సూపర్ వైజర్, 2 సహాయకులతో ఓ టీమ్?ను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నిక కోసం 250 మంది పోలీసుల బందోబస్తుతో పాటు మొత్తం 500 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు.దాదాపు 22 ఏళ్ల తర్వాత ఈ ఎన్నిక జరగడం గమనార్హం. ఈ ఎన్నికలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ఈ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏప్రిల్ 25న ఉదయం 8 గంటలకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రారంభమవుతుంది. అధికార యంత్రాంగం ఇప్పటికే లెక్కింపునకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసింది.

# కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులు
## భద్రతా దళాల మధ్య ఎన్‌కౌంటర్

**జమ్మూకశ్మీర్ :**జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో ఉగ్ర దాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి భద్రతా దళాలు వేటను ముమ్మరం చేశాయి. దక్షిణ కాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలోని టాంగ్‌మార్గ్ ప్రాంతంలో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌ ంటర్ జరుగుతోందని అధికారులు తెలిపారు. టాంగ్‌మార్గ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు నిర్దిష్ట సమాచారం అందడంతో భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయని ఒక అధికారి తెలిపారు. అనుమానిత ప్రదేశాన్ని భద్ర తా దళాల చుట్టుముట్టడంతో.. లోపల దాక్కున్న ఉగ్రవాదులు దళాలపై కాల్పులు జరి పారు. దీనికి ప్రతిగా ఎదురుకాల్పులు జరిగా యి. ప్రస్తుతం ఇరు వర్గాల మధ్య కాల్పు లు కొనసాగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. పహల్గామ్‌లో పర్యాటకుల బృందంపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26



మంది పౌరులను చంపి, అనేక మందిని గాయపరిచిన ఒక రోజు తర్వాత ఈ ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ జరిగింది.పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ ప్రమేయం స్పష్టంగా బయటపడింది. అమాయక పౌరులను కాల్చి చంపింది పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులే.. అంతే కాదు వాళ్లకు ఆదేశాలు కూడా పాకిస్తాన్ నుంచే వచ్చాయి.. హైబ్రిడ్ టెర్రరిస్టులతో పాకిస్తాన్ ఈ ఘాతుకానికి పాల్పడింది. లష్కర్ స్లీపర్‌సెల్ పహల్గామ్‌లో నరమేథం సృష్టించింది. 2024లో ఆర్మీ క్యాంప్‌పై దాడి చేసిన ఉగ్రవాదుల బ్యాచే పహల్గామ్‌లో టూరిస్టులను ఊచకోత కోసింది. ఆ దాడి తరువాత సైలెంట్ ఉన్న ముష్కర మూక పహల్గామ్‌లో పంజా విసిరింది.హైబ్రిడ్ టెర్రర్ బ్యాచ్‌లో సభ్యులపై నిఘా వర్గాల దగ్గర కచ్చితమైన సమాచారం లేదు. టార్గెట్‌ను ఫినిష్ చేసిన తరువాత ఈ బ్యాచ్ చాలా కాలం సైలెంట్‌గా ఉంటుంది. టీమ్ సభ్యులు విడిపోయి మళ్లీ కలుస్తారు.. ఉగ్రవాద కార్యకలాపాలకు దూరంగా ఉం టారు.. తరువాత పాకిస్తాన్ నుంచి ఆదేశాలు రాగానే మళ్లీ దాడులు మొద లుపెడుతారు.పహల్గామ్‌లో ఇదే జరిగింది. పూంచ్‌లో దాడికి పాల్పడ్డ గ్రూపుకు పాక్ ఆర్మీ రిటైర్డ్ జవాన్ ఆసిఫ్ లీడ్ చేశాడు. ఈ గ్యాంగ్‌కు పాకిస్తాన్‌లో ఉన్న లష్కరే డిప్యూటీ చీఫ్‌గా వ్యవహరిస్తున్న సైఫుల్లా నుంచి ఎప్పటికప్పుడు ఆదేశాలు వస్తున్నాయి.



### ప్రశాతంగా ముగిసిన స్థానిక సంస్థల
## ఎమ్మెల్సీ పోలింగ్..

**హైదరాబాద్ :** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా, మధ్యాహ్నం 2 గంటల వరకే 78.57 శాతం ఓట్లు పోల్ అయ్యాయని తెలిపారు.జీహెచ్ఎంసీ ప్రధాన కార్యా లయంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం ఓటర్లు 112 మందిలో 88మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 112 ఓటర్లలో ఎక్స్ అఫిషియో మెంబర్ 31 కాగా, అందులో 22 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## బడులకు వేసవి సెలవులు వచ్చేశాయ్..

**అమరావతి, ఏప్రిల్ 23:** తెలుగు రాష్ట్రాల్లో పాఠశాలలు ఈ ఒక్కరోజే పని చేయనున్నాయి. ఏప్రిల్ 23వ తేదీతో అకడమిక్ ఇయర్ ముగుస్తుంది. ఈ మేరకు ఇప్పటికే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే ఉత్తర్వులు కూడా జారీ చేశారు. రెండు రాష్ట్రాల్లో పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. వేసవి సెలవులు జూన్ 11 వరకు కొనసాగుతాయి. తిరిగి పాఠశాలలు జూన్ 12న పునఃప్రారంభమవుతాయి.

### ఉగ్రదాడి బాధితులకు మద్దతుగా
# చంద్రబాబు కీలక నిర్ణయం

**అమరావతి:**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఏపీ నుంచి ఇద్దరు ఈ ఘటన లో ప్రాణాలు వదిలారు. వీరి భౌతిక ఖాయాన్ని ప్రత్యేక విమానంలో స్వస్థలాలకు పంపుతున్నా రు. నెల్లూరు జిల్లా, విశాఖకు చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోవటం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ ఘటన పైన కేంద్రం తక్షణ చర్యలు ప్రారంభించింది. దాడులకు కారకులైన వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించింది. ఇదే సమయంలో ఇటు సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన ఏపీ తెలుగు సంఘం సభ్యులు జేఎస్ చంద్రమౌళి, మధు సూదన్‌లకి సీఎం



చంద్రబాబు సంతాపం తెలిపారు. ఈ తీవ్ర దుఃఖ సమయంలో తమ ఆలోచన లు, ప్రార్థనలు వారి కుటుంబాలకు అండగా ఉన్నాయని, ఈ అపారమైన నష్టాన్ని తట్టుకునే శక్తిని వారు పొందాలని తాను ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఉగ్రవాద చర్యలు సమాజానికి మచ్చ అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఉగ్రవాదం, హింస వారు ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకోవడం వల్ల ఏదీ సాధించలేరని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంఘీభావంగా నిలుస్తోందని తెలిపారు. ఈ హేయమైన చర్యకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్ర బాబు అన్నారు.కాగా, ప్రకాశం జిల్లాలో ఉన్న చంద్రబాబు అక్కడ మరణించిన టీడీపీ నేత వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళి అర్పించిన తరువాత గన్నవరం చేరుకోన్నునారు. ఆ తర్వాత గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో సీఎం చంద్రబాబు విశాఖపట్నం వెళ్లనున్నారు.

## రైతుబంధును నీరుగార్చారు
### : ఎంపీ కవిత



**పెద్దపల్లి :** అసత్యపు ప్రచారాలతో అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతును రాజును చేసే రైతు బంధును నీరుగార్చారని నిజామాబాద్ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశం మొత్తం తెలంగాణలో అమలవుతున్న రైతుబంధు వైపు చూశారని అటువంటి పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినటువంటి అమలు చేయకుండా రైతులను మోసగించారన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని చెప్పిన ప్రభుత్వం జిల్లాకు ఒక పెట్రోల్ బంక్ జిల్లా సమాచా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని చెప్పడం సిగ్గుచేటమని దాని ద్వారా ఒక్కో మహిళలకు ఒక రూపాయి కూడా రాదన్నారు.తెలంగాణ సాధకుడు కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేసిన కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16 నెలలు గడిచిన అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.గురుకుల వ్యవస్థను పూర్తిగా నీరు గార్చారని దీంతో నిరుపేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# నీటిబొట్టుతో సరికొత్తగా హైడ్రా లోగో

**హైదరాబాద్, ఏప్రిల్ 23:** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కొత్త లోగోను విడుదల చేసింది. ఇప్పటి వరకు ఈవీడీఎం లోగోనే హైడ్రా వినియోగిస్తూ వచ్చింది. అయితే ఇప్పుడు కొత్తగా జలవనరుల శాఖను పోలి ఉండేలా లోగోను రూపొందించింది హైడ్రా. హెచ్ అక్షరంపై నీటి బొట్టుతో హైడ్రా లోగోను రూపకల్పన చేశారు. ఇకపై కొత్త లోగోతోనూ హైడ్రా కార్యకలాపాలు కొనసాగనున్నాయి. హైడ్రా కార్యాలయం, వాహనాలు, సిబ్బంది యూనిఫాంపై కూడా కొత్త లోగో కనిపించనుంది. అలాగే హైడ్రా అధికారిక ట్విట్టర్ (ఎక్స్) అకౌంట్‌కు కొత్త లోగోను ప్రొఫైల్ పిక్చర్‌గా పెట్టారు.
అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ అక్రమార్కుల్లో గుండెల్లో గుబులు పుట్టిస్తోంది హైడ్రా. ప్రజలను విపత్తల నుంచి రక్షించడమే కాకుండా.. వారి ఆస్తులను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను తెరపైకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే.




హైడ్రా వచ్చి కొత్తలోనే తన మార్క్‌ను చూపించింది. నగరంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి కట్టిన నిర్మాణాలపై హైడ్రా పంజా విసిరింది. ఇప్పటి వరకు అనేక అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేసింది. చెరువులు, కుంటలపై నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేసింది హైడ్రా. అలాగే అక్రమ నిర్మాణాలపై ప్రజల నుంచి వస్తున్న వినతులపై వెంటనే స్పందిస్తూ.. ముందుగా వారికి నోటీసులు ఇచ్చి.. ఆపై వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోత వెంటనే యాక్షన్‌లోకి దిగుతోంది హైడ్రా.బతుకమ్మ కుంట పనులు షురూ
మరోవైపు నగరంలోని అంబర్‌పేట్ బతుకమ్మకుంట అభివృద్ధి పనులను హైడ్రా మొదలుపెట్టింది. బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ అభివృద్ధి పనులను ప్రారంభించారు. వచ్చే బతుకమ్మ ఉత్సవాల నాటికి బతుకమ్మ కుంటను సిద్ధం చేస్తామని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. బతుకమ్మ కుంటలోనే ఈసారి బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయన్నారు. బతుకమ్మ కుంట కోర్టు వివాదం పరిష్కారమైందని రంగనాథ్ చెప్పుకొచ్చారు.

## కేసీఆర్ మాట కోసం..
### జనతా గ్యారేజ్ లా తెలంగాణా భవన్
### : కేటీఆర్



**హైదరాబాద్:**తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్ లా మారిందని, ప్రజలంతా గులాబీ పార్టీ వైపు చూస్తున్నారని బిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రజలను రెచ్చగొట్టడం కోసమో, ప్రభుత్వ వ్యతిరేకతను పెంచడం కోసమో కాదని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు జరుపుకునే వేడుక మాత్రమేనని ఆయన అన్నారు.తెలంగాణ కీర్తిని హిమాలయాల స్థాయికి తీసుకు వెళ్లిన ఘనత బీఆర్ఎస్ దే: కేటీఆర్హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో పర్యటించిన ఆయన బిఆర్ ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించారు. జమ్మూ కాశ్మీర్లోని పెహల్గాం దగ్గర జరిగిన ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు .అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ఉద్యమ పార్టీగా, ప్రతిపక్ష పార్టీగా, ప్రభుత్వాన్ని నడిపిన పార్టీగా ఎక్కడ ఉన్నా సరే తెలంగాణ కీర్తిని హిమాలయాల స్థాయికి తీసుకు వెళ్లిన ఘనత బీఆర్ఎస్ దేనని పేర్కొన్నారు.

